దృష్టి మళ్లించి దొంగతనాలు

సిటీబ్యూరో: ప్రయాణికుల దృష్టి మళ్లించి బ్యాగుల్లో నుంచి బంగారం, నగలు అపహరిస్తున్న ముఠాను నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర కథనం ప్రకారం.. నార్త్-ఈస్ట్ ఢిల్లీకి చెందిన ఇర్ఫాన్, హైదరాబాద్ బోరబండకు చెందిన మహ్మద్ ఫిరోజ్, యూపీకి చెందిన షాకీర్, అతడి భార్య రుబీతో కలిసి ఒక గ్యాంగ్‌ను తయారు చేశాడు. ఈ గ్యాంగ్ ఒక ఆటోతో రద్దీగా ఉండే రైల్వే, బస్ స్టేషన్ల వద్ద షేరింగ్ ఆటో ప్రయాణికుల కోసం ఎదురు చూస్తుంటుంది. ఆటో డ్రైవర్‌గా ఫిరోజ్, ఆటోలో ప్రయాణికుల మాదిరిగా షాకీర్, అతడి భార్య రుబీ కూర్చొని ఉంటారు. అప్పటికే ఎవరైనా ప్రయాణికులు ఆటోలోకి వస్తున్నారంటే.. మరో ప్రయాణికుడిలా ప్రధాన నిందితుడు ఇర్ఫాన్ ఆటోలో ఎక్కి కూర్చుంటాడు. కొద్దిదూరం వెళ్లిన తరువాత ఆటోలో ఉన్న ప్రయాణికుడితో.. మీ వద్ద ఉన్న బ్యాగ్ ఇబ్బందిగా ఉంది.. దానిని వెనుక వైపు కొద్దిసేపు పెట్టండంటూ సూచిస్తూ.. ఆ సమయంలో ప్రయాణికుడి దృష్టి మళ్లించి అందులో ఉన్న నగదు, నగలు అపహరిస్తారు.

కొద్దిదూరం వెళ్లిన తరువాత ఆటో పాడయ్యిందంటూ ఎవరికి వారు.. అనుమానం రాకుండా అక్కడి నుంచి వెళ్లిపోయి.. తిరిగి కలుసుకుంటారు. ఇలా.. ఈ నెల 20వ తేదీన బేగంపేట ఠాణా పరిధిలో ఇలాంటి ఘటన జరిగింది. దీనిపై కేసు నమోదు కావడంతో నార్త్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి.. ఈ ముఠాను పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 8.82 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) | సిండికేట్ Syndicate

రికవరీ సెక్షన్, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నార్త్,
E-మెయిల్id: recrohyd@canarabank.com

ఇ-వేలం-అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం** చేసుకోబడినవి, రుణగ్రహీత నుండి **కెనరా బ్యాంకు శాఖ**కు బకాయిలు మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు **25-09-2024**న **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే విధంగా"** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), మరియు ఇతర పార్టీలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 25-09-2024, ఉ॥ 11.30 గం. నుండి మ॥ 12.30 గం. మధ్య (అమ్మకం ముగిసే వరకు ప్రతిసారి 5 నిమిషాల కాలవ్యవధితో అపరిమిత పొడిగింపుతో) బయానా దాఖలుకు ఆఖరి తేది: 23-09-2024, సా॥ 5.00 గం.

1 **బ్రాంచి ఆఫీస్: వెంగళరావు నగర్ (DP 6108), హైదరాబాద్: రుణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ సయ్యద్ కౌసర్ బాషా**, ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తు, డి.నెం. 1-10-231/బి/1/401, **"అగ్రసేన్ ప్రైడ్"**, MCH నెం. 1-10-231/బి/1, సర్వే నెం. 203 మరియు 204, బ్రాహ్మణవాడి, బేగంపేట, హైదరాబాద్-500 016. **మొత్తం బకాయిలు: 31-07-2024 నాటికి రూ. 1,43,30,263 (ఒక కోటి నలభై మూడు లక్షల ముప్పై వేల రెండు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)** ప్లస్ దానిపై 01-08-2024 నుండి లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు.
స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ: బ్రాహ్మణవాడి, బేగంపేట్, హైదరాబాద్ వద్ద గల సర్వే నెం. 203 మరియు 204లో, మున్సిపల్ నెం. 1-10-231/బి/1 కలిగిన ఆవరణలో **"అగ్రసేన్ ప్రైడ్"**గా పేరొందిన బిల్డింగ్‌లో, 863.50 చ.గజాలు వినీర్జర్ల మొత్తం భూమిలో 78 చ.గజాల వినీర్జర్ల భూమి అవిభాజ్య వాటాతోసహా, (కామన్ ఏరియా మరియు రెండు కార్ పార్కింగ్ ఏరియా 225 చ.అ. ముందు మరియు వెనుక కలిపి) 2016 చ.అ. సూపర్ బిల్టప్ ఏరియా గల, నాలుగవ అంతస్తులో కొత్త అసెస్ చేసిన మున్సిపల్ నెం. 1-10-231/బి/1/401 కలిగిన ఫ్లాట్ నెం. 401 యావత్తు, **సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 402, **పడమర:** ఖాళీ. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నెం. 1-10-231/బి, శ్రీ రామ్‌లాల్ మరియు శ్రీ రామ్‌ప్రకాశ్, **దక్షిణం:** ఆవరణ నెం. 1-10-232/బి ఆఫ్ ఎ, **తూర్పు:** 20' వెడల్పు రోడ్, **పడమర:** 20' వెడల్పు రోడ్.

రిజర్వు ధర: రూ. 1,63,97,000/-; బయానా: రూ. 16,39,700/-; బిడ్ గుణకాలు: రూ. 1,00,000/-

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ **(www.canarabank.com)**లో ఏర్పాటు చేసిన 'ఇ-వేలం' లింక్‌ను రిఫర్ చేయండి **లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి: మేనేజర్, శ్రీ నల్లిగారి విజయ్ కుమార్, సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్ , హైదరాబాద్, వెంగళరావు నగర్ బ్రాంచి, హైదరాబాద్, 040-23815865, 8332995360/ 8374557797.**

అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తిని 23-09-2024న సా॥ 5.00 గం.లోగా తనిఖీ చేసుకోవచ్చును.

వేలం విధానం: ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్. కాంట్రాక్ట్ సర్వీస్ ప్రొవైడర్ M/s PSB అలయన్స్ (Ebkray) నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణా పొందవచ్చును, సంప్రదించు నం. 8291220220, ఇమెయిల్: support.ebkray@psballiance.com. వెబ్‌సైట్: https://ebkray.in.

తేది: 22/08/2024, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★**ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK** 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. **NT-325883**

BUSINESS OFFER

★**మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits** Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546. **NT-331717**

GOLD FINANCE



★**మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. **NT-332623**

OLD AGE HOME



★**వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన** గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. **NT-331709**

KIDNY STONES

★**మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో** పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. **NT-332616**

PLOT FOR SALE



★**కలింనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్** ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. **NT-326216**

★**షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో,** ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. **NT-331722**

★**ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100** ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. **NT-339550**

★**DTCP Layout @ Nandiwanaparthy** (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826. **NT-325791**

★**Plot for Sale at Shadnagar, Mahabub**nagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567. **NT-336704**

★**శ్రీశైలం హైవేకి రియల్ బూమ్ వచ్చింది... తక్కువ** ధరలో వున్నప్పుడే ప్లాట్స్ కొనండి... కోటీశ్వరులు కండి. మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూర్‌లో ప్లాట్స్, విల్లాస్, ఇండ్లు అమ్మబడును. Cont: 8008091512. **NT-332631**

PLOT FOR SALE

★**ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు** తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. **NT-332587**

★**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ దగ్గర FOXCON** & TSIIC దగ్గరలో HMDA లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. నియర్ by IT సెక్టార్. సంప్ర।। 9603849814. **NT-332577**

★**800 Sq.yards (East & West Facing)** Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. **NT-331655**

HMDA PLOTS

★**ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్** రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. **NT-336701**

LAND FOR SALE

★**ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన** వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888. **NT-326226**

★**Land For Sale: Acres 8-00 Gts.,** Near Ramky & Signature Villas, Near Tukkuguda, One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Ph: 9618537642. **NT-331672**

FARM HOUSE FOR SALE

★**DTCP RERA Approved Layoutలో** కస్టమర్ ఇండివిద్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859. **NT-339543**

REAL ESTATE

★**శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన** మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. **NT-331710**

WANTED

jobs Apply Now!

★**స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ,** 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హాస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804. **NT-339549**

★**అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్,** సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777. **NT-336703**

★**డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్** ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. **NT-075**

WANTED LAND / BUILDING

★**A Premium International School** Requires Minimum 2 to 6 Acres Land with/without Building for 30 years Lease Nr. Kompally Rd., Attapur - Shamshabad Road, Gandipet, Narsingi - Kollur - Mokila - Nallagandla - Patancheru & Hayat Nagar area. Ph: 9848017745. **NT-98211**

LAND REQUIRED

ప్రముఖ రియల్ ఎస్టేట్ రంగంలో 20 సంవత్సరాల అనుభవం కలిగిన కంపెనీకి
10 నుండి 500 ఎకరాలు ప్లాటింగ్ డెవలప్‌మెంట్ కొరకు ల్యాండ్ కావలెను
శ్రీశైలం రోడ్‌లో తుక్కుగూడ నుంచి ఆమనగల్ వరకు
సాగర్ రోడ్‌లో బొంగులూరు నుండి మాల్-కుర్మేడు గేటు వరకు
SAIRAM PROPERTIES Gachibowli
✆ 9989385485

WANTED TEACHERS

★**Wanted Teachers for** CRPF Public School: TGT (Computers)-1, PRT (Telugu)-1, PRT (Mother Teacher)-1, PRT (English)-1, Occupational Therapist-1, Speech Therapist-1, Lab Attender-1. Interviews on: 29-08-2024 (Thursday) @ 09.30 AM. Interested Candidates Walk-in-Interview along with Original Documents at CRPF Public School, GC CRPF, Jawahar Nagar, Secunderabad. **NT-2150**

CHANGE OF NAME

★**I, NALAMWAR ARUN, S/o. Nalam Sudhakar,** R/o. Plot No. 13&14, Flat No. 301, Raghupathi Enclave, Panchavati Colony, Manikonda, Hyderabad, Telangana-500 089 have Changed My Name to NALAM ARUN. **NT-37290**

★**I, ARUNA MOTHE, W/o. Chiluka Ram** Reddy, R/o. Plot No. 3, Keerthi Homes, Bowrampet, Medchal District, Telangana State-500 043. Changed My Name from ARUNA REDDY MOTHE to ARUNA MOTHE. **NT-336705**

★**I, P SHIV SHANKER alias PAGADALA** SHIVA SHANKAR, S/o. Pagadala Radha Krishna, R/o. Flat No. 403, A Block, Giridhari Murari Homes, Kismatpur, Bandlaguda Jagir, Near to Time School, Rajendra Nagar, K.V. Rangareddy, Telangana-500 086 have Changed My Name to PAGADALA SHIVA SHANKAR for all future purpose. **NT-332516**

★**I, MULAVEESALA VENKATA SUJATHA** alias Pandellapalli Venkata Sujatha, W/o. Pandellapalli Sravan, D/o. Chandra Sekhar Mulaveesala, R/o. 48-12-7/28, Manasa Apartments, Srinagar, Visakhapatnam, Andhra Pradesh-530 016 have Changed My Name to MULAVEESALA VENKATA SUJATHA for all future purposes. **NT-332516**

LOST

★**I, THOTA SATYANARAYANA, S/o.** Late Thota Sanjeevayya, R/o. H.No. 6-1-344/13, Padmarao Nagar, Secunderabad, Telangana State have Lost My Original Will Deed Document of 2nd floor, Padmarao Nagar, while cleaning our house all elders opened the Almarah find only 1st Floor and Ground Floor Will Deeds. But, 2nd Floor Will Deed document not found. If anybody found, please Call: 9989998298. **NT-98280**

★**I, J BHAVANI, D/o. J Laxman Rao,** R/o. TRT 73, Vidyanagar Shivam Temple Back side, Hyderabad, Telangana. I Lost My Original Sale Deed Document No. 1268/2003, Dt: 22-04-2003 while travelling from University to My house Vidya Nagar. If any find, Call: 9396395773. **NT-331728**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
ఫ్లాట్ కావలెను/అమ్మకానికి "నమస్తే తెలంగాణ" ప్రచురించండి.
Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
అబిడ్స్, మెహిదీపట్నం : 9182777126
బి.ఎన్.రెడ్డి నగర్, హయత్‌నగర్ : 9182777204
ఉప్పల్, ఈ.సి.ఐ.ఎల్ : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777806
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మావోడే.. మంచి ఉద్యోగం ఇయ్యి

సీఎం సలహాదారుడినంటూ నమ్మిస్తూ మోసాలు
ముఠాలో ఆర్డీఓగా నటించిన ఓ మహిళ
గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన రాచకొండ పోలీసులు

సిటీబ్యూరో, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మాట్లాడుతున్నా.. మావాడికి ఉద్యోగం ఇవ్వండి... మా వాడికి మంచి పోస్టింగ్ ఇవ్వండి.. అంటూ అధికారులను బురిడీ కొట్టిస్తూ, కోట్ల రూపాయలు దండుకుంటున్న ఒక ముఠాను మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఉద్యోగుల బదిలీలు, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పిస్తామంటూ ఈ ముఠా నమ్మిస్తూ సుమారు 110 మంది నుంచి రూ. 1.29 కోట్లు వసూలు చేసిందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. శుక్రవారం ఎల్బీనగర్‌లోని రాచకొండ సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. భువనగిరి మండలం హుస్నాబాద్‌కు చెందిన అనుగు సురేందర్‌రెడ్డి కుషాయిగూడ జెడ్‌పీహెచ్‌ఎస్‌లో మిడ్ డే మిల్స్ ఏజెన్సీని నిర్వహిస్తున్నాడు. 2023, నవంబర్‌లో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో అప్పట్లో డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పిస్తానంటూ నమ్మించి.. అమాయకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు. ఇందుకు తనకు తెలిసిన కీసరకు చెందిన మెరినా రోజ్, పోచారం నివాసి అంజయ్య, వెంకటేశ్, గోపాల్ నాయక్, హర్షిణి రెడ్డితో ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు చేశాడు. హర్షిణి రెడ్డి ఆర్డీఓగా నటిస్తూ.. ఫోన్లలో మాట్లాడుతోంది. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామంటూ నమ్మించి.. 98 మంది నుంచి రూ.1.04 కోట్లు వసూలు చేశారు. ఇండ్ల కోసం బాధితులు ప్రశ్నించగా.. ఆర్డీఓగా హర్షిణిరెడ్డి మాట్లాడుతూ.. ఇండ్లు వచ్చేస్తాయంటూ చెప్పారు.

విద్యాశాఖలో బదిలీలంటూ..

ఎన్నికలు పూర్తయ్యాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రధాన నిందితుడైన సురేందర్‌రెడ్డి ఏకంగా ముఖ్య మంత్రి సలహాదారు అయిన వేం నరేందర్‌రెడ్డిగా అవతారమెత్తాడు. గురుకుల పాఠశాలల అధికారుల వద్దకు ముఠాలో ఒకడైన అంజయ్యను పంపించి.. అక్కడి అధికారులతో ఫోన్‌లో మాట్లాడాడు. తాను వేం నరేందర్‌రెడ్డినని, మా వాడికి ఏదైనా ఉద్యోగం చూడండంటూ సూచించాడు. అధికారులు సైతం నిజమని నమ్మారు. అయితే, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలే ఉంటాయంటూ ఆయనకు ఫోన్‌లో చెప్పారు. ఫోన్‌లో మాట్లాడింది నరేందర్‌రెడ్డి అని నమ్మిన అక్కడి అధికారులు తమకు మంచి పోస్టులు ఇప్పించాలని, ఇందుకు నరేందర్‌రెడ్డిని సహాయం చేయమని అక్కడికి వెళ్లిన అంజయ్యతో మధ్యవర్తిత్వం చేయించారు. ఫోన్‌లో మాట్లాడిన సురేందర్.. విద్యాశాఖలోని ఏడుగురు అధికారులను సైతం బదిలీ చేయిస్తానంటూ రూ. 7 లక్షలు వసూలు చేశాడు. ఈ విషయం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ (గురుకుల) వరకు వెళ్లింది. సెక్రటరీతోనూ వేం నరేందర్‌రెడ్డినంటూ.. సురేందర్‌రెడ్డి మాట్లాడాడు. ఫోన్‌లో మాట్లాడిన విధానాన్ని బట్టి.. నరేందర్‌రెడ్డి కాదని అధికారులు గుర్తించి.. రాచకొండ పోలీసులకు సమాచారమిచ్చారు. అలాగే, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలోనూ ఉద్యోగాలిప్పిస్తామంటూ ఇద్దరి వద్ద నుంచి రూ. 18.5 లక్షలు, డబుల్ బెడ్రూం, బదిలీలు, ఉద్యోగాల పేరుతో దాదాపు రూ. 1.29 కోట్లు సురేందర్‌రెడ్డి ముఠా వసూలు చేసింది.

బెట్టింగ్‌లో కోటి రూపాయలు..

ఈ ముఠాలో ఉన్న ఐదుగురికి వేలల్లో ఇచ్చిన సురేందర్‌రెడ్డి.. మిగతా డబ్బంతా తన సొంతానికే వాడుకున్నాడు. రూ. 1.29 కోట్ల మోసంలో రూ.1.05 కోట్లు సురేందర్‌రెడ్డి వాడుకోగా.. అందులో కోటి రూపాయలు క్రికెట్ బెట్టింగ్ కోసమే వెచ్చించినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్క ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాలోనే ఈ కోటి రూపాయలు డిపాజిట్ చేసి.. వాటిని బెట్టింగ్‌ల కోసం సురేందర్ వాడుకున్నాడని సీపీ వెల్లడించారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం నకిలీ పట్టాలు తయారు చేశారని, ప్రభుత్వానికి సంబంధించిన రబ్బర్ స్టాంపులు కూడా నకిలీవి తయారు చేసినట్లు సీపీ తెలిపారు. ఈ మేరకు ఘట్‌కేసర్, కీసర ఠాణాల్లో మూడు కేసులు నమోదు కావడంతో మల్కాజిగిరి ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డి, అదనపు డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి నేతృత్వంలోని బృందం, కీసర పోలీసులతో కలిసి ఈ ముఠా కోసం గాలించి పట్టుకుందని సీపీ వెల్లడించారు. ఈ ముఠా నుంచి రూ. 1.97 లక్షల నగదు, 98 నకిలీ డబుల్ బెడ్రూం అలాట్‌మెంట్ పత్రాలు, రెండు నకిలీ రబ్బర్ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు.

కన్సల్టెన్సీ నిర్వాహకుడి కిడ్నాప్

గంటల వ్యవధిలోనే మిస్టరీ ఛేదించిన పోలీసులు

కిడ్నాప్‌నకు గురైన శివశంకర్‌రెడ్డితో బాచుపల్లి పోలీసులు

దుండిగల్, ఆగస్టు 23: వీసా మంజూరు కోసం చెల్లించిన మొత్తాన్ని తిరిగి వాపసు ఇవ్వడం లేదన్న కోపంతో ఓ కన్సల్టెన్సీ నిర్వాహకుడిని కిడ్నాప్ చేశారు. ఫిర్యాదు అందిన కొన్ని గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు. బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ కథనం ప్రకారం.. నిజాంపేట నివాసి శివశంకర్‌రెడ్డి నగరంలోని మలక్‌పేటతో పాటు తన ఇంటి వద్ద ఎస్ఎస్ కన్సల్టెన్సీని నిర్వహిస్తున్నాడు. విదేశాల్లో మెడిసిన్ చదివే విద్యార్థుల కోసం వీసాకు అవసరమైన పనులు చేస్తాడు. 6 నెలల కిందట సూర్యాపేటకు చెందిన ఎర్రవీరయ్య, పద్మ దంపతులు తమ కుమారుడు వరప్రసాద్‌ను హార్మేనియా దేశంలో మెడిసిన్ చదివించేందుకు శివశంకర్‌రెడ్డిని సంప్రదించారు. వీసా, ఇతర ఖర్చుల నిమిత్తం రూ.4 లక్షలు ఇచ్చారు. శివశంకర్‌రెడ్డి వీసా పనులు పూర్తి చేసి ఇచ్చాడు. ఆ తర్వాత తన కుమారుడిని హార్మేనియా పంపడం ఇష్టం లేదని, తమ డబ్బులు తమకు ఇవ్వాలంటూ వీరయ్య దంపతులు వెంట పడుతున్నారు. వీసా కోసం డబ్బు ఖర్చు అయ్యిందని, ఇవ్వడం కుదరదంటూ శివశంకర్‌రెడ్డి తెలిపాడు. ఎలాగైనా శివశంకర్‌రెడ్డి నుంచి డబ్బులు వసూలు చేసి తీరాలని నిర్ణయించుకున్న వీరయ్య దంపతులు.. కిడ్నాప్ చేయాలని పథకం వేశారు. ఇందుకు సూర్యాపేటకు చెందిన సెటిల్‌మెంట్ గ్యాంగ్ సభ్యులైన దశరథ, శ్రావణ్‌కుమార్, వెంకట్రారెడ్డి, నాగుతో పాటు మరో ఇద్దరి సహాయం తీసుకున్నారు. గురువారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మొత్తం ఆరుగురు సభ్యులున్న ముఠాతో కలిసి వీరయ్య దంపతులు శివశంకర్‌రెడ్డి ఇంట్లోకి ప్రవేశించారు. రావడంతోనే ఇంట్లోని వస్తువులన్నీ ధ్వంసం చేసి, శివశంకర్‌రెడ్డిని చితకబాదారు. అడ్డుకోబోయిన అతడి భార్య, కూతురిపై చేయిచేసుకున్నారు. అనంతరం శివశంకర్‌రెడ్డిని కారులో బలవంతంగా ఎక్కించుకుని వెళ్లిపోయారు. బాధితుడి కూతురు ఆకాంక్ష పోలీసులకు సమాచారమిచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక సమాచారం ఆధారంగా కారు వెళ్తున్న మార్గాన్ని గుర్తించారు. అదే సమయంలో రాచకొండ కంట్రోల్, సైబర్ కంట్రోల్‌కు సమాచారం అందించి అలర్ట్ చేశారు. సూర్యాపేట పోలీసుల సహాయంతో నిందితులను బాచుపల్లి పోలీసులు శుక్రవారం సూర్యాపేట పట్టణంలోనే అరెస్టు చేశారు. కిడ్నాప్ చేసేందుకు ఉపయోగించిన కారును సీజ్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఫిర్యాదు అందిన గంటల వ్యవధిలోనే కిడ్నాప్ కేసును ఛేదించి, నిందితులను పట్టుకున్న బాచుపల్లి సీఐతో పాటు సిబ్బంది ని బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు అభినందించారు.

నా బిడ్డను అన్యాయంగా చంపిండ్రు

విలపించిన మావోయిస్టు రాధ అలియాస్ నీల్సో తల్లిదండ్రులు
రాధ మృతితో గొల్లుమన్న ఇందిరానగర్ బస్తీ వాసులు

విలపిస్తున్న రాధ తల్లిదండ్రులు పోచమ్మ, బాలయ్య

రాధ అలియాస్ నీల్సో (ఫైల్)

కాప్రా, ఆగస్టు 23: 'అమ్మా, నాకు ఉద్యోగం వస్తున్నది.. త్వరలోనే మన కష్టాలు తీరుతాయి.. అందరూ జాగ్రత్తగా ఉండండి.. అని ఏడేండ్ల కిందట ఇంటి నుంచి వెళ్లింది.. ఆ తర్వాత కనిపించలేదు.. ఏడేండ్ల తర్వాత విగతజీవిగా ఇంటికి తీసుకురావాల్సి వచ్చింది.. ఇది ఎన్నడూ ఊహించలేదు.. అంటూ మావోయిస్టు రాధ అలియాస్ నీల్సో తల్లిదండ్రులు పల్లెపాటి పోచమ్మ, పల్లెపాటి బాలయ్య బోరున విలపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన బాలయ్య 35 ఏండ్ల కిందట నగరానికి వలసొచ్చి కాప్రా పరిధిలోని ఇందిరానగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. కూలీ పనులు, ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు నలుగురు సంతానం. పెద్దకొడుకు శివలింగం తర్వాత ఇద్దరు కుమార్తెలు రజిత, రాధ, చివరి సంతానం సూర్యప్రకాశ్. రెండో కూతురు రాధ అలియాస్ నీల్సో డీఎంఎల్‌టీ కోర్సు పూర్తి చేసింది.

మహ